ముగిసిన గండ్ర జ్యోతి పాదయాత్ర

658 కిలో మీటర్లు.. 24 రోజులు.. అవాంతరాలెదురైనా ఆగని నడక

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 13 : కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి దర్శనంతో బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ పాదయాత్ర ముగిసింది. భూపాలపల్లిలోని మంజూర్‌నగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో మొక్కు చెల్లించుకునేందుకు ఆమె జనవరి 20న కాలినడకన బయలుదేరి వెళ్లారు. 24 రోజుల పాటు 658 కిలోమీటర్లు నడిచి సోమవారం తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం తాను చేతపట్టుకున్న స్వామి వారి జెండా, మా జీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలేశుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్నిచోట్ల అవాంతరాలు ఎదురైనా అకుంఠిత దీక్షతో పాదయాత్రను కొనసాగించానన్నారు. 24 రోజులు తనతోపాటు నడిచిన భక్తులు, బస కోసం ఏర్పాట్లు చేసిన ప్రజలు, స్వాగతం పలికిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తిరుమలలో పూజలు చేసిన జెండాను భూపాలపల్లిలోని ఆలయంపై ఎగురవేస్తామని జ్యోతి తెలిపారు. ఆమె వెంట బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి, పూసల యుగేంద్రాచారి, వెంకటేశ్వర స్వామి భక్తులు, తదితరులున్నారు.

దర్శనం అనంతరం వెంకటరమణారెడ్డి, కుటుంబ సభ్యులతో గండ్ర జ్యోతి

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీనారాయణనాయక్

ములుగు, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. మంగళవారం ములుగులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల తలరాత మారాలంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. పదేళ్ల కాలంలో పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అటవీ సంపదను ధారాదత్తం చేసిందనని ఆరోపించారు. దళితులు, గిరిజనులపై బీజేపీ అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నదన్నారు. సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్ నాయక్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి గౌడ్, చందూలాల్ నాయక్, కిరణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **SHAIK AKBAR ALI, S/o. SHAIK FAREETH** (New name), previously called **SHEIK AKBAR ALI, S/o. SHEIK FAREETH** (Old name), R/o.: H.No. 19-11-239/1, Shambhunipet, Khila Warangal(M), Warangal Dist-506005, Telangana, India and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

★I, **EMMADI SATEESH KUMAR** (Old Name), **S/o. EMMADI DASU,** R/o. 2-8-277/1, Waddepally, Hanmakonda Dist.- 506370, T.S., India., Have Changed My Name as **SATHEESH KUMAR.E.** (New Name), **S/o. EMMADI DASU.**
NTW-5690

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

CHANGE OF NAME

I, **KONA RATHNAMALA** (New Name), previously called **KONBOINA RATHNAMALA** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

I, **KONA SRIKAR** (New Name), previously called **KONBOINA SRIKER** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME

I, **KONA SRIKAR, S/o. KONA PRABHAKAR** (New Name), previously called **KONBOINA PRABHAKAR** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME

I, **KONA KALPANA** (New Name), previously called **KONBOINA KALPANA** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- మంత్రి సీతక్క
- జగ్గన్నపేటలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

గట్టమ్మ వద్ద పనులను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క , అధికారులు

ములుగు రూరల్, ఫిబ్రవరి13 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని జగ్గన్నపేటలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామంలోని పుట్ట మల్లన్న ఆలయానికి చేరుకొని బోరు మోటర్‌ను ప్రారంభించారు. త్వరలో రోడ్డు పనులు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

గట్టమ్మ వద్ద పనుల పరిశీలన

గట్టమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వనదేవతల దర్శనానికి ముందు లక్షలాది మంది భక్తులు గట్టమ్మకు మొదటి మొక్కులు చెల్లిస్తారన్నారు. వారికి మంచినీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మంత్రి వెంట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్, ఎంపీటీసీ విజయ్‌రామ్‌నాయక్, డీడబ్ల్యూవో ప్రేమలత, సీడీపీవో స్వాతి తదితరులు ఉన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా ఆదివాసీల పోరాటం

- ఐక్యత కోసమే సమ్మేళనం
- ఆదివాసీ తెగల నాయకులు



ఆదివాసీ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న నాయకులు

తాడ్వాయి, ఫిబ్రవరి 13 : రాజ్యాధికారమే లక్ష్యంగా ఆదివాసీలు పోరాటాలు చేయాలని, మన చరిత్ర, మన హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. మేడారంలోని సమ్మక్క భవన్‌లో మంగళవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అధ్యక్షతన ఆదివాసీ తెగల సమ్మేళనం నిర్వహించారు. పలు సంఘాల నాయకులతో పాటు జాతీయ ఆదివాసీ పొలిటికల్ జాక్ కన్వీనర్ చందా లింగయ్యదొర, కేయూ ప్రొఫెసర్లు ఈసం నారాయణ, వివిధ ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలను అణగదొక్కేందుకు కుట్రలు జరుగుతున్నాయని, చరిత్ర కనుమరుగవడం ఎంతో దూరంలో లేదన్నారు. మన చరిత్ర ప్రపంచ నలుమూలలా తెలిసేలా పోరాడాలన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్వయం పాలన కోసం పెసా చట్టం 2006, 1/70 యాక్టు, పోడు భూముల హక్కు చట్టాల అమలుకు పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ పొడెం రత్నం, జాతీయ కో-కన్వీనర్ వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు సంతోష్‌కుమార్, సత్యనారాయణ, కొమరం ప్రభాకర్, కబ్బాక శ్రవణ్‌కుమార్, ఉద్యోగ సంఘాల నాయకులు కృష్ణప్రసాద్, దర్మయ్య, రవి, సత్యం, జనార్దన్, మహేశ్, రాము, కిరణ్, శ్రీనాథ్, బుచ్చయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

బీజేపీది ప్రజా వ్యతిరేక పాలన

కాలనీల్లో పర్యటిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 13 : బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లుగా దేశంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బంధు సాయిలు అన్నారు. ఈనెల 16న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆయా కాలనీల్లో ఉదయం 5 గంటలకు ప్రభాత భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కార్మిక చట్టాలను మారుస్తూ కనీస వేతనం అమలు చేయకుండా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని తీసివేసిందన్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పనులను రద్దు చేసిన బీజేపీని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో రాజయ్య, గడప శేఖర్, సారయ్య, కొమురమ్మ, శ్రీదేవి, ప్రభాకర్, శంకర్ పాల్గొన్నారు.

మీ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి

తహసీల్దార్‌కు డీఎస్పీ నాయకులు వినతిపత్రం అందజేత

గణపురం, ఫిబ్రవరి 13 : మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీలను అనుసంధానం చేస్తూ మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తహసీల్దార్ మురళీధర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ బాధ్యులు కోగిల జితేందర్, కుర్రి స్వామి మాట్లాడుతూ కర్కపల్లి, మైలారం రెవెన్యూ గ్రామాలకు అనుసంధానంగా గాంధీనగర్, లక్ష్మారెడ్డిపల్లి ఉన్నాయని, సుమారు 8 వేల మంది నివసిస్తున్నారని తెలిపారు. వీరి అవసరాల దృష్ట్యా మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు పొనగంటి సతీశ్ మహారాజ్, మార్క వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే చిన్న

ఏటూరునాగారం, ఫిబ్రవరి 13 : ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే చిన్న అన్నారు. మంగళవారం సరోజినీ నాయుడు జయంతిని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సరోజినీనాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి మహిళ పురుషులతో సమానంగా ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాల్లో ముందుకు పోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ విజయలక్ష్మి, డాక్టర్ రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ ఘన్‌సింగ్, అధ్యాపకులు స్వామి, రేణుక, వెంకటయ్య, ఫాతిమా, జ్యోతి పాల్గొన్నారు.

మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్స్ ఏర్పాటు

గణపురం, ఫిబ్రవరి 13 : సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో కేటీకే-8 ఇంక్లైన్‌లో మంగళవారం మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తి లక్ష్యం, వ్యయం, మిషనరీల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమం, గనుల్లో పనివిధానం తదితర అంశాలను ఈ టీమ్స్ కార్మికులకు తెలియజేస్తాయన్నారు. కార్యక్రమంలో ఏజీఎం జ్యోతి, డీజీఎం కవీంద్ర, రామకృష్ణ, తుకారం, ఆర్‌బీ ప్రసాద్, శ్రీనివాస్, వసంత్, రమేశ్, గణేశ్, కుమార స్వామి, సాయి కుమార్, విజేందర్, కృష్ణారెడ్డి, రాజేశ్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్ రావు

స్థానిక ప్రజా ప్రతినిధులను అడ్డుకున్న పోలీసులు

మహదేవపూర్, ఫిబ్రవరి 13 : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మండలంలోని మేడిగడ్డ వద్ద ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సమీక్షా సమావేశానికి హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీ బన్సోడ రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. పోలీసుల వైఖరిపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసేపటి తర్వాత ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వారిని సమావేశ మందిరంలోకి అనుమతించడంతో సమస్య సద్దుమణిగింది.

తప్పిపోయిన వ్యక్తి అప్పగింత

గోవిందరావుపేట, ఫిబ్రవరి 13 : తప్పిపోయిన వ్యక్తిని పస్రా పోలీసులు మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగు నెలల క్రితం వరంగల్‌కు చెందిన బరిగెల శ్రీనివాస్ మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పస్రాలో అనుమానాస్పదంగా కనిపించడంతో ఎస్సై మస్తాన్ అతడి వివరాలను సేకరించి అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

వెంకటాపురం(నూగురు) లో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

వెంకటాపురం (నూగూరు)/ ఏటూరునాగారం, ఫిబ్రవరి 13 : ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ మనం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి వెంకటాపురం (నూ) మండలకేంద్రం, ఏటూరునాగారం మండలం రామన్నపేటలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మేడారం మహా జాతరలో భక్తులు పూర్తిగా ప్లాస్టిక్ వినియోగించకుండా నిషేధం పాటించాలని విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. సొసైటీ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యదర్శి చౌలం శ్రీనివాస్, శ్రీదేవి, ప్రమీల, రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ అల్లి సుమలత, మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విటమిన్ ఏ మందు పంపిణీ

రేగొండ, ఫిబ్రవరి 13 : మండలంలో 9 నెలల నుంచి ఆరేళ్లలోపు బాలబాలికలకు విటమిన్ ఎ మందును మంగళవారం పంపిణీ చేసినట్లు రేగొండ వైద్యాధికారి హిమబిందు తెలిపారు. రేచీకటి, ఇతర కంటి వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ మందు పంపిణీ చేసినట్లు చెప్పారు.

నాయకుల ముందస్తు అరెస్ట్

- సీఎం మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో చర్యలు
- సిగ్గుచేటన్న పలువురు నాయకులు

భూపాలపల్లి రూరల్/చిట్యాల/గణపురం, ఫిబ్రవరి 13 : ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్ట్‌లు చేయడం సిగ్గుచేటని వివిధ పార్టీల నాయకులు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో దానిని అడ్డుకుంటారనే ఉద్దేశంతో పలువురిని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి కస్టడీలో ఉంచుకున్నారు. భూపాలపల్లి ఎస్సై శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బంధు సాయిలు, డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు గుమ్మడి ప్రదీప్, రాజు తదితరులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే చిట్యాల బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు జన్నె యుగేంధర్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్, బీజేవైఎం జిల్లా నాయకుడు గొర్రె శశికుమార్, గణపురం మండలానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద మహేశ్‌ను సోమవారం అర్ధరాత్రి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభయహస్తం పథకాల అమలు పక్కనపెడితే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కాగా వీరందరినీ సాయంత్రం తమ సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

భూపాలపల్లి రూరల్ : పోలీస్ స్టేషన్‌లో డబుల్ ఇండ్ల లబ్ధిదారులు, సీపీఎం నాయకులు

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న శరత్‌కుమార్, చిత్రంలో అధికారులు

అభివృద్ధి పనుల పరిశీలన

తాడ్వాయి, ఫిబ్రవరి 13 : జాతర పరిసరాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్‌కుమార్ కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. ముఖ్య అతిథుల కోసం ఏర్పాటు చేసిన కంటైనర్ గదిని పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్లు పరిశీలించి కలెక్టర్‌ను వివరాలు అడిగితెలుసుకున్నారు. గత జాతరలో బస్టాండ్ ఏర్పాటుకు 40ఎకరాల స్థలం ఉండగా ఈసారి బస్సుల సంఖ్య పెరగడంతో మరో 20ఎకరాల్లో బస్టాండ్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు.

కొనసాగుతున్న ముందస్తు మొక్కులు

మహా జాతరకు మరో ఏడు రోజుల సమయమే ఉండడంతో తల్లులను దర్శించుకునేందుకు భక్తులు క్యూకడుతున్నారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి జంపన్న, నాగులమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క, సారలమ్మకు ఎత్తు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించారు. ముందస్తు మొక్కులకు ప్రజలు భారీగా తరలివస్తుండడంతో మేడారం పరిసరాలు కిటకిటలాడుతున్నాయి.

తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా రమేశ్

ములుగురూరల్, ఫిబ్రవరి 13 : తెలంగాణ కళావేదిక ములుగు జిల్లా అధ్యక్షుడిగా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన ఉద్యమ కళాకారుడు, జానపద గాయకుడు మోతె రమేశ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నకిరెకంటి కిరణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని రమేశ్‌కు సూచించారు.

భూపాలపల్లి డీఎస్పీగా సంపత్‌రావు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 13 : భూపాలపల్లి డీఎస్పీగా ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఏ సంపత్‌రావును నియమిస్తూ డీజీపీ రవిగుప్తా సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న రాములును హైదరాబాద్‌కు బదిలీ చేశారు.

చిట్యాల ఏఎంసీ పాలకవర్గం రద్దు

చిట్యాల, ఫిబ్రవరి 13 : చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ వ్యవసాయ, సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కొడారి రమేశ్ చైర్మన్‌గా పాలకవర్గం కొనసాగుతున్నది. వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావుకు పర్సన్ ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న బాలసాయిరెడ్డి

ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలి

ఈఎల్‌టీఏ జిల్లా అధ్యక్షుడు బాలసాయిరెడ్డి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 13 : విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధిస్తే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదుగుతారని ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) జిల్లా అధ్యక్షుడు బాలసాయిరెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెషల్ విజార్డ్, డ్రామా పోటీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పోటీ పరీక్షలు రాసేవారికి ఇంగ్లిష్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈనెల 29న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీప్రసన్న, ఈఎల్‌టీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్, కోశాధికారి గోసుకుల వీరన్న, ఉపాధ్యాయులు నవనీత్ కుమార్, రమేశ్, నరేందర్, నీలిమ, వసంత, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయినులు

అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ములుగురూరల్/ గోవిందరావుపేట, ఫిబ్రవరి 13 : 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ములుగు, గోవిందరావుపేట మండలాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థిని ఎండీ రేష్మ ఎంపికకాగా మంగళవారం ప్రిన్సిపాల్ శైలజ అభినందించారు. అలాగే గోవిందరావుపేట మండలం చల్వాయి కేజీబీవీ విద్యార్థినులు మడి అనూష, అల్లం స్వాతిని అథ్లెటిక్స్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఈటీ నాగమణి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. ఈ నెల 16 నుంచి 18 వరకు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ గుజారాత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

ములుగురూరల్, ఫిబ్రవరి13 : ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో పనిచేయిస్తున్న ఇంచర్ల ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రమేశ్ అన్నారు. మంగళవారం ఆయన ములుగులో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా పనిచేయిస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేదన్నారు. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోకపోతే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు రవి తేజ, బాలు, స్వామి, బైరేశ్ ఉన్నారు.

మోదీ పాలనలో సుభిక్షంగా దేశం

బీజేపీ వరంగల్ పార్లమెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి ధర్మారావు

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 13 : పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారత దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా ముందుకుపోతున్నదని బీజేపీ క్రమ శిక్షణా సంఘం రాష్